# కర్నూలు | నంద్యాల

# వార్త

25 అక్టోబర్, 2024 శుక్రవారం పేజీలు 4


## రోళ్లపాడు శాంచురీ, ఏబీఆర్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



మిడుతూరు, అక్టోబర్24, ప్రభాతవార్త; మండలంలోని రోళ్లపాడు వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని, అలగనూరు బ్యాలెన్స్ రిజర్వాయర్‌ను గురువారం జిల్లా కలెక్టర్ రాజకుమారి పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ కుంగిపోయిన అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు చెందిన రివిట్మెంట్ కట్టను పరిశీలించారు. గత నాలుగు సంవత్సరాలుగా రిజర్వాయర్ రివిట్మెంట్ కట్ట కుంగిపోయింది. దీంతో రిజర్వాయర్‌కు నీటి నిల్వను ఆపేశారు. కట్ట మరమ్మత్తులకై కొంతవరకు పనులు జరిగినా అర్ధాంతరంగా పనులు నిలిచిపోయాయి. దీనికి కారణం సంబంధిత అధికారులు తెలపాల్సి ఉంది. అయితే అప్పటి నుంచి కట్ట మరమ్మతులు నోచుకోకపోవడంతో రైతులు, మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతూనే ఉన్నారు. అయితే జిల్లా కలెక్టర్ రిజర్వాయర్ కుంగిన కట్ట ప్రాంతాని న్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయర్‌కు నీరు సరఫరా, ఎన్ని ఎకరాల విస్తీర్ణం, ప్రస్తుతం కట్ట స్థితిగతుల వివరాలు సంబంధిత నమూనాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రోళ్లపాడు వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. సఫారీలో ఫీల్డ్‌కు పోయి జింకలు, పక్షులు, ఇతర వన్యప్రాణుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఓబులేష , డీఆర్ఓ తాహిర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంను..
## తనిఖీ చేసిన కలెక్టర్

కోడుమూరు,అక్టోబర్ 24, ప్రభాతవార్త ః

కోడుమూరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంను గురువారం జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవల గురించి, ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. అంతే గాక ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఆరోగ్య శ్రీ సేవల గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ఇక్కడ ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం అధికారి నాగరాజుతో మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుకుండా వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అంతే గాక ఆసుపత్రిలో ప్రభుత్వం అందించే అన్ని రకాల వైద్య సేవలు అందించడమే ఇక్కడ పనిచేసే డాక్టర్లు ఏ మాత్రం అజాగ్రత వహించరాదని, విధుల విషయంలో కూడా ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఈయన వెంట కోడుమూరు ఎంపిడివో రాముడు,డిప్యూటీ తాహశీల్దార్ రామాంజినేయులు, విర్వోలు నారాయణ,ఎల్లప్ప తదితరులు ఉన్నారు.



## ప్రకృతి అందాలలో.. నల్లమల అడవులు..!

- పర్యటక హబ్‌గా ఎన్నో వింతలు, విశేషాలు
- అరుదైన జంతు జాలంతో పర్యటకులకు కనువిందు
- ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలు, పర్యాటక శోభతో ప్రకృతి
- నల్లమలలో దాగి ఉన్న వాటర్ ఫాల్స్
- దేశానికే నిలయంగా మారీన టైగర్ రిజర్వు ప్రాజెక్టు



ప్రకృతి అందాలతో నల్లమల అడవులో పచ్చని ఆకుల మధ్యలో ఆహ్లాదకరమైన వాతవరణాన్ని తిలకిస్తూ వాటర్‌పాల్స్‌తో ఎన్నో వింతలు, విశేషాలు ఉన్నప్పటికి ఇతర రాష్ట్రాల నుంచి ఈ ప్రకృతి అందాలు తిలకించే విదంగా శ్రీశైలం నియోజకవర్గాన్ని పర్యటక హబ్‌గా చేస్తే ఎన్నో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రాలు అరుదైన ప్రదేశాలలో కనిపించని పచ్చులు, జంతువులు, వివిద రకాల వన్యమృగాల్లు వృక్షా జాతి ఉన్న సంపదతో పాటు పర్యటక రంగానికి అన్ని అందాలతో ఉంటున్న ప్రకృతి పై..
ప్రత్యేక కథనం..







ఆత్మకూరు, అక్టోబర్24, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లా శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గలో పరిధిలో పర్యటక శోభ కనువిందు చేస్తూ పర్యటకులను ముందుకు కొనసాగిస్తుంది. అరుదైన వాటర్ పాల్స్‌తో టూరిజం, ఇతర పుణ్యక్షేత్రాలు చూసేందుకు పర్యటకులు అధిక సంఖ్యలో తరలి వెళ్తూన్నారు. ముఖ్యంగా దేశంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీశైలానికి భక్తాదులు అత్యధిక సంఖ్యలో వాహనాల ద్వారా కుటుంబాలతో కలసి వస్తున్నారు. వీటితో పాటు సంగమేశ్వరం, మహనంది, కొలనుభారతి, మరికొన్ని సప్తశివాలయాలు ఈ నల్లమల అడవులోనే ఉండడంతో ప్రకృతి అందాలు నేటికి కనువిందు చేస్తునే ఉన్నాయి. అడవి మార్గంలో ప్రయాణికులకు నల్లమల అందాలు కనువిందు చేస్తూ ఆహ్లాదకరమైన వాతవరణంలో తమ గమ్యస్థానాలకు చేరుకుంటూ పర్యటక హబ్‌తో నిండిన నల్లమల ప్రకృతి అందాలను తిలకిస్తున్నారు.

## నేడు ప్రభుత్వాసుపత్రిలో అన్న క్యాంటీన్ పునఃప్రారంభం

కర్నూలు మున్సిపల్, అక్టోబర్ 24, ప్రభాతవార్తః

నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన అన్నక్యాంటీన్‌ను శుక్రవారం ఉదయం 8.30 గంటలకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పునఃప్రారంభించనున్నారు. జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా, మేయర్ బి వై రామయ్య, కమిషనర్ ఎస్ రవీంద్రబాబు, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా.సి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొనున్నారు.

## నంద్యాల డిఈఓ గా.. జనార్ధరెడ్డి

నంద్యాల,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి

నంద్యాల జిల్లా విద్యావాఖాదికారిగా జనార్ధనరెడ్డిని నియమిస్తున్న విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుము ఈయన కర్నూలు డైట్ కాలేజిలో సీనియర్ లెక్చరరుగా పని చేస్తున్నారు ఈయన సేవలను గుర్తించిన ప్రభుత్వం జనార్ధనరెడ్డి నంద్యాల జిల్లా విద్యావాఖాదికారిగా నియమించింది. గతంలో ఇక్కడ పని చేస్తున్న డిప్యుటి డిఈఓ సుదాకరరెడ్డి డోన్ డిప్యుటి డిఈఓగనే ప ంపించారు.



## అభివృద్ధి ఆగిపోవడంపై..
## బుగ్గన విస్మయం

: అభివృద్ధి ఆగిందంటూ బుగ్గనతో మొరపెట్టుకున్న గ్రామస్థులు
: గుండాలలో అభివృద్ధి పనులను పరిశీలించిన బుగ్గన
: అగిపోయిన పనులపై అధికారులను కలిసి పనులు మొదలుపెట్టిస్తా
: దేవస్థానం పనులు ఆగిపోవడం ఆశ్చర్యం వ్యక్తంచేసిన బుగ్గన



డోన్, అక్టోబరు 24, ప్రభాతవార్త డోన్ మండలంలోని గుండాల చెన్నకేశవస్వామి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఆగిపోవడంపై మాజీ మంత్రి బుగ్గన రాజారెడ్డి విస్మయాన్ని వ్యక్తంచేసారు. దేవస్థానం అభివృద్ధి పనులు ఆగిపోవడం ఏమిటని ఆయన ఆశ్చర్యం వ్యక్తంచేసారు. చెన్నకేశవస్వామిని దర్శించుకోవడం తోపాటు తమ ప్రభుత్వ హయాం లో రూ.4కోట్లతో మంజూరైన టిడిపి కళ్యాణ మండపంతోపాటు, ఆలయ పునరుజ్జీవన అభివృద్ధిపను లను పరిశీలించేందుకు ఆయన గురువారం గ్రామానికి వచ్చారు. దేవలయంలో దేవుడిని దర్శించుకున్న అనంతరం తనను కలిసిన గ్రామస్థులు ఆలయ అభివృద్ధి పనులు ఆగిపోయాయని మొరపెట్టుకున్నారు. ప్రభుత్వం మరిన తర్వాత ఎవరూ జరుగుతున్న పనులపై ఆరా తీయకపోవడంతో కాంట్రాక్టర్ పనులను ఆపేసి వెళ్లిపోయారని భక్తులతోపాటు గ్రామస్థులు బుగ్గనతో ఏకరువు పెట్టారు. దీంతో స్పందించిన బుగ్గన సంబందిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి జరుగుతున్న విషయంపై ఆరాతీ సారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ తాను చొరవ తీసుకుని కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులను మొదలుపెట్టేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఇది దైవ కార్యక్రమంయని ఒక పుణ్య కార్యంగా భావించి అభివృద్ధి పనులు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. ఇందులో ఎలాంటి రాజకీయాలు అవసరం లేదని అందరం కలసి ఆలయ పనులు వేగవంతం అయ్యేలా



కృషిచేద్దామని పిలుపునిచ్చారు. గుండాల అనేక గ్రామాలకు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పడమటి పల్లెలకు అన్నింటికి ప్రధానమైన కూడలికేంద్రంగా వుంటుందని అంతేగాకుండా ఎంతోమందికి ఇంటి ఇలవేల్పు దేవుడిగా ఈ ప్రాంతప్రజలు చెన్నకేశవస్వామిని కొలుస్తారని అందుకే కళ్యాణ మండపం వుంటే ఎంతోమంది వివాహాలకు వేదిక గుండాల దేవ స్థానం అవుతుందన్న ఉద్దేశ్యంతోనే తానీ దైవ కార్యక్రమాన్ని అప్పట్లో చేపట్టినట్లు చెప్పారు. దీన్ని పూర్తిచేసే బాధ్యత అందరం తీసుకుందామని చెప్పారు. ఆగి పోయిన పనులను, దేవస్థానం పరిసరాలను ఆయన పరిశీలించి పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. కార్యక్రమంలో మీట్ కార్పోరేషన్ స్టేట్ మాజీ ఛైర్మన్ శ్రీరాములు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మల్లెంపల్లి రామచంద్రుడు, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, జడ్పీటిసి బద్దల రాజ్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు చిన్నపూదెళ్ళ రామచంద్రరెడ్డి, సింగిల్‌విండో అద్యక్షులు తిరుమల్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో అద్యక్షులు సోమేష్, పార్టీ నాయ కులు కురుకుంద హరిప్రకాష్, మున్సిపల్ కౌన్సిలర్లు అశోక్, మేకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వం ఇక శాశ్వితం : ఎంఎల్ఏ కోట్ల సూర్య

: మొదలైన టిడిపి సభ్యత్వ నమోదు
: టిడిపికి ఎక్కడచూసినా ఆదరణ లభిస్తుంది
: దీపావళి నుంచి మూడు సిలెండర్లు ఉచితం
: వైకాపా పార్టీ ఇక ఉండదంటూ కోట్ల విమర్శ



డోన్, అక్టోబరు 24, ప్రభాతవార్త

టిడిపి నభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక ఎంఎల్ఏ కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ఆద్వర్యంలో గురువారం పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా ప్రారంభమైంది. పార్టీ రాష్ట్ర నాయకులు కోట్రికె ఫణిరాజ్ అధ్యక్షతన జరిగిన సభలో కోట్ల సూర్య మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఇక శాశ్వితంగా ఉంటుందని ఈ మేరకు ప్రజల ఆశీర్వదం సంపూర్ణంగా అందించారన్నారు. తాను ఎంఎల్ఏగా గెలిచిన అనంతరం నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను మొదలుపెట్టినట్లు చెప్పారు. సెల్‌టవర్‌నుకూడా కొత్తగా వేయించినట్లు అంతేగాకుండా నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి తాగునీటి బోర్లు, రోడ్లు మంజూరు చేసి పనులను ప్రారంభించామన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని చెప్పారు. కేవలం ప్రచారం మా త్రమే చేసుకున్నారన్నారు. వైకాపా పార్టీ ఇక ఉండదని శాశ్వితంగా తుడిచిపెట్టుకుపోతుందని టిడిపి ప్రభుత్వం ఎప్పటికీ శాశ్వితంగా ఉంటుందన్నారు. దీపావలినుంచి ఉచితంగా మూడు సిలెండర్లు ఇస్తున్నట్లు ఈ పథకంతో టిడిపిని ప్రజలు మరింతగా ఆదరిస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబును గతంలో జైలుకు పంపి ఎన్నో ఇబ్బందులకు గురిచేసారని వారందరూ తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. సమావేశంలో గొర్రెల పెంపకందారుల సొసైటీ రాష్ట్ర ఛైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరరావు యాదవ్, కోట్ల సూర్య తనయుడు, టిడిపి యువనేత కోట్ల రాఘవేంద్రరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ టిఇ కేశన్నగౌడ్, మాజీ ఎంపిపి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణ, మాజీ సర్పంచ్ టిఇ కేశవయ్యగౌడ్, మాజీ ఎంపిపి టిఇ శేషఫణిగౌడ్, టిడిపి నాయకులు ఓబులాపురం శేషిరెడ్డి, ేహమా నాగన్న, దేవరబండ వెంకటనారాయణ, ఓంప్రకాష్, రవి, యాపదిన్నె రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మా ప్రభుత్వం అండగా ఉంటుంది

- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్



కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 24, ప్రభాతవార్తః

దివ్యాంగులకు కేటాయించిన స్థలాలను వైసీపీ నేతలు అక్రమంగా కబ్జాచేసి వ్యబిచారం నిర్వహిస్తుంటే దానిపై కేసులు పెట్టినా నాడు పోలీస్ అధికారులు పట్టించుకోక పోగా తిరిగి తమపైనే అక్రమ కేసులు బనాయించి వేధించారని కబ్జాకు గురైన దివ్యాంగుల ఇంటి స్థలాలు ఇప్పించి తనపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మండవ వెంకటరావు నేతలకు ఆర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు శ్రీరాం చిన్నబాబులు ఆర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం ఇందిరానగర్‌కు చెందిన నూతలపాటి జయచంద్రనాయుడు విజ్ఞప్తి చేస్తు తాను టిడిపి కార్యకర్తను కావడంతో తనను వైసీపీలో చేరమంటే చేరలేదని వైసీపీ అధికారంలోకి వచ్చాక తనపై కక్షగట్టి తన ఇంటికి వెళ్లె దారిని రెండువైపులా మూసేశారని అప్పటి అధికారులు కూడ వైసీపీ నేతలకే కొమ్ముకాశారని దారికి అడ్డంగా ఉన్న గోడలను తొలగించి దారి మార్గాన్ని ఏర్పాటు చేయాలని నేతలకు విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం తెల్లబాడు గ్రామానికి చెందిన చలిచమ శంకరావు విజ్ఞప్తి చేస్తు గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో తన భూమిని అక్రమంగా విఆర్వో మరోకరి పేరుమీద మార్చారని కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా తనకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా అక్రమాలకు పాల్పడిన రెవిన్యూ అధికారిపై చర్యలు తీసుకొని తన భూమిని ఇప్పించాలని వేడుకున్నారు. ఇంటి కాంపౌండ్ గోడ కట్టుకోవడానికి లక్ష రూపాయలు పెట్టి తెచ్చుకున్న రాళ్ళను దొంగలించారని బంధువుకు బాగోలేకుంటే చూడటానికి వెళ్లి వచే ్చసరికి రాళ్ళను మాయంచేసి ఇంటి పరిసరాల్లో పెరుగుతున్న చెట్లను నరికేసి తీసుకెళ్లారని ఈదొంగలపై చర్యలు తీసుకోవాలని కడప జిల్లా చెన్నూరు మండలం గుర్రం పాడు గ్రామానికి చెందిన మర్రి అరుణా దేవి విజ్ఞప్తి చేశారు. సమస్యలు తెలిపేందుకు రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు.

## ఐక్యరాజ్య సమితి సమావేశాలకు.. ఆహ్వానం

నంద్యాల, అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి



నంద్యాల యంపి బైరెడ్డి శబరికి మరో గౌరవ పుస్కారనకు అహ్వానము అందింది. ఐక్యరాజ్య సమితి సమావేశాలకు భారత ప్రతినిధిగా నంద్యాల యంపిడాక్టరు బైరెడ్డి శబరిని ఎంపిక చేశారు. దీనితో నంద్యాల యంపికి మరో గౌరవ పుస్కారము లబించనుంది. 79వ యునైటెడ నేషన్ జనరల్ అసెంబ్లీ (యుయన్‌జిఎ) సమావేషాలు అమెరికా దేశంన్యూ యార్కు నగరంలో నవంబరు 28నుండి 22వరకు జరుగనున్నాయి. న్యూయార్కు లో జరిగే ఐక్యరాజ్య సైమితి సమా వేషంలో మన బారత దేశానికి ప్రాతినిద్యము వహిస్తూ నంద్యాల యంపి డాక్టరు బైరెడ్డి శబరికి అవకాశము కల్పించారు. ఐక్యరాజ ్య సమితి సమావేషాలకు బారత దేశ ప్రతినిదిగా మాట్లాడేందుకు అవకాశము కల్పించిన బారత దేశ ప్రదానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునామయుడు ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారాలో కేష్‌లకు అమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో.. ఇద్దరు మృతి

- ఒకరికి తీవ్ర గాయాలు



గూడూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త ః

కె.నాగులాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెంచికలపాడు గ్రామం దగ్గర గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరోకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణకు చెందిన పందుల వ్యాపారస్థుడు వెంకటయ్య వ్యాపారీత్యా తనకున్న బోలేరో వాహనం ఎ.పి 39విసి.9445 అనే వాహనంలో పందులను వేసుకొని ఇదే వాహనంలో కడప జిల్లా మైదుకూరుకు చెందిన ఒకరు రామయ్య, ఆళ్లగడ్డకు చెందిన గుర్రప్పలు అనేవారు ఈ ప్రాంతంలో ఉన్నపందులను కొనుగోలు చేసుకొని వాటిని ఇక్కడి నుంచి కోడుమూరు మీదుగా మైదుకూరుకు వెళ్లాల్సి ఉంది. అయితే వీరి వాహనం అదుపుతప్పి పెంచికలపాడు రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీ కొట్టుకోవడంతో ప్రమా దానికి గురైంది. ఈ ప్రమాదంలో మైదుకూరుకు చెందిన రామయ్య (35),ఆళ్లగడ్డకు చెందిన గుర్రప్ప (38)లు అక్కడికక్కడే మృతి చెందారు. మరోకరైన వాహనం దారుడు వెంకటయ్యకు తీవ్ర గాయాలకు గురయ్యారు. ఈ విషయం తెలిసిన వెంటనే కె.నాగులాపురం గ్రామ పోలీస్‌లు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షిం చారు. ప్రమా దంలో తీవ్రగాయాలైన వెంక టయ్యను పోలీ సులు 108 వాహనంలో చికత్స కర్నూలు ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. అనంతరం కె.నాగులాపురం పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.





## 5వ విడత విరాళాన్ని ముఖ్యమంత్రికి అందించిన న్యాయశాఖ మంత్రిఫరూక్



నంద్యాల, అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు వరద బాదితుల విరాళంలోబాగంగా 5వ విడత చెక్‌కు న్యాయ శాఖ మంత్రి యన్ యండి ఫరూక్ నంద్యాల ప్రజల తరుపున అందించారు. నంద్యాల జిల్లాలో ఎపి రాష్ట్ర న్యాయశాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ నంద్యాల ప్రజల తరుపున రూ410000 రూపాయల విలువ గల చెక్‌ను ముఖ్యమంత్రికి అందించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ విజయవాడ వరద బాదితుల కోసం వారిని అదుకోఎ ాలని పిలుపు ఇవ్వగా నంద్యాల ప్రజలు ముందుకు వచ్చి వారి వంతు సహాయంగా చెక్ రూపములో అంద చేయడము జరిగిందని అచెక్కును విడతల వారిగా అందిస్తున్నామన్నారు. దానిలో బాంగా 5వ విడత లో సియం చంద్రబాబునాయుడు 410000 విలువ గల చెక్కును ఇవ్వడము జరిగిందని మంత్రి చెప్పారు. వరద బాదితులను అదుకోవడములో ముందుకొచ్చిన వారందరికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు అలాగే ఇంకా ప్రజలు ముందుకు వచ్చి వరద బాదితులను అదుకోవాలని అయన కోరారు.

# రబీ సీజన్‌లో పంటల భీమా పథకానికి రైతుల పేర్లు నమోదు చేయండి

**: ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద ప్రీమియం చెల్లింపును ప్రోత్సహించండి**



**నంద్యాల, అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి**

బారీ వర్షాలకు రబీలో సీజన్‌లో నష్టమపోయిన పంటలకు ప్రదానమంత్రి ఫసల్ భీమా యోజన పథకము కింద నామ మత్రపు ప్రీమియం చెల్లింపుకు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి వ్యవసాయ అదికారులను అదేశించారు.గురువారము అమరావతి వ్యవసాయ శాఖ డైరెక్టరు కార్యాలయం నుండి ముఖ్యకార్యదర్శి బి.రాజశేఖరు పంటలబీమా పథకము అమలు తీరుపై అన్ని జిల్లా కలెక్టర్లు వ్యవసాయ అదికారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షనిర్వహించారు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సుహాలు నుండి జిల్లా కలెక్టరు రాజకుమారి వ్యవసాయ శాఖ అదికారి వైవి మరళీకృష్ణ అన్ని క్లష్టర్ల ఏడిఏలు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ రబీ సీజన్‌లో నష్టపోయిన పంటలకు భీమా పథకానికి అర్హత కలిగిన రైతుల నుండి నామమత్రపు ప్రీమియం చెల్లించేలా రైతులకు అవగామణ కల్పించాలని వ్యవసాయ అదికారులను అదేశించారు. డిశంబరు 15నాటికి పంటల భీమా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పంటల భీమా పథకానిక రైతులే స్వచ్ఛందముగా వచ్చి ప్రీమియం నగదు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రీమియంపై రైతులకు అవగామణ కల్పించడములో అశ్రద్ధ చేయరాదని కలెక్టరు తెలిపారు. జిల్లాఓ శనగ వరి, జొన్న మినుము వేరుశనగ, ఉల్లి పంటలను గ్రామ మండల యూనిట్లుగా తీసుకుని డిశంబరు 15లోపు నామమత్రపు ప్రీమియం చెల్లిస్తే ఏఐసి ఫ్యూచర్ జనరలి భీమా కంపెనీల నుండి పంట నష్ట పరిహారము అందిస్తాయని కలెక్టరు తెలిపారు. నష్టపోయిన శనగపంటను గ్రామ యునిటుగా తీసుకుని ఎకరాలకు 84రూపాయలు నామమత్రపు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు 28వేల రూపాయల భీమా వర్థిస్తుందన్నారు. వరి పంటను మండల యూనిటుగా తీసుకుని ఎకరాకు 126 చెల్లిస్తే రూ 42వేలు జొన్నపంటకు మండ యూనిట్‌గా తీసకుని ఎకరాకు 60చెల్లిస్తే నష్టమ పరిహారము రూ 19800 రూపాయలు మినుకు ఎకరాకు రూ 48చెల్లిస్తే నష్టపోతే పరిహారము కింద ఎరకాకు రూ 19వేలు చెల్లిస్తుదని చెప్పారు. వేఉరుశనగ జిల్లా యూనిట్‌గా తీసుకుని ఎకరాలకు రూ 64 చెల్లిస్తే నష్టపరిహారము కింద రూ 321వేలు చెల్లిస్తుందని అలాగే ఉల్లిని జిల్లా యూనిటుగా తీసుకుని ఎకరాకు 90చెల్లిస్తే నష్టపరిహారము కిందఎకరాకు రూ 45000వేలు చెల్లిస్తుందని చెప్పారు. అంతకు ముందు జిల్లాలో మూడు నెలల్లో చేతికి వచ్చే శనగ పంటను రూ 70000వేల హెక్టార్లలో వేసి మిగిలిన 9 నెలల కాలం వృదాగా పొలాన్ని ఉంచుతున్నారని అగ్రికల్చరు యూనివర్శిటీ శాస్త్రవేత ల సహకారముతో ప్రత్యామ్నాయ పంటల దిగుబడిని ప్రోత్సహించేందుకు అవకాశము కల్పించాలని వ్యవసాయ శాఖ స్పెషల కమీషనరుకు కలెక్టరు నివేదించారు.అలాగే జిల్లాఓ మహానంది ప్యాపిలి డోన్ పరిదిలోని మండలాల్లో అదిక దిగుబడినిచ్చే అరటి పంటను సంవత్సరం పాటు కొనసాగింపుకు చర్యలు చేపట్టాలని కలెక్టరు తెలిపారు.అనంతరరము ప్రకృతి వ్యవసాయ విస్తరణకు కరదీపికలను కలెక్టరు వ్యవసాయ అదికారులు అవిస్కరించారు.

# కోటి విలువ చేసే.. బిసి వసతి గృహం, స్థలం కబ్జా..!?

**: అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా..**
**: భవనము కబ్జా కొందరు రహస్యంగా దొంగ పట్టాలు..!?**



**కోవెలకుంట్ల, అక్టోబరు 24,ప్రభాతవార్త**

నాడు పాత నియోజక వర్గం కేంద్రమైన కోవెలకుంట్ల చుట్టు పక్కల ఉన్న వెనుక బడిన పిల్లలందరికి విద్యను అందించాలనే సంకల్పముతో ఉమ్మడి ఎపిలో లక్షలు ఖర్చు చేసి దాదాపు 10 సెంట్ల స్థలము వసతి గృహము నిర్మాణము చేపట్టారు.అయితే నేడు అది దానిని కబ్జాకు గురి అయిందని సమాచమారముస కోవెలకుంట్ల మేజరు గ్రామ పంచాయతీ పరిదిలో శ్రీరామనగరు కాలనీలో దాదాను 40 సంవత్సరాలు క్రితము ఉమ్మడి రాష్ట్ర ఉన్న సమయంలో నాటి శాసన సభ్యులు కర్ర సుబ్బారెడ్డి కృషితో బిసి వసతి గృహమును నిర్మాణాలు చేపట్టారు ఈస్థలమునకు విలువ లేక పోయిన నేడు కోటికి పైగా ధర పలుకుంది. అయితే ఇక్కడ ఎంతో మంది వెనుక బడిన పేద విద్యార్థులు విద్యను అభ్యసించి ప్రస్తుతముఉన్నత పదవుల్లో కూడా కొనసాగుతున్నారు. భవనము పూర్తిగా శిథిలము కావడము ప్రస్తుతము ప్రవేటు భవనములోకి మార్చారు ఇదే కబ్జాదారుల పాలిట వరముగా మారిందని సమాచారము.ప్రస్తుతము ఈ భవనములు పూర్తిగా శిథిలము కావడముతో అది అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. అందులో అసాంఘిక కార్యకలాపాలు ఎన్ని ఉన్నాయో అన్ని అక్కడ సాగుతున్నారు. ఇటీవల ఒక వికలాంగురాలు ముగ్గురు యువకులు అత్యాచారము చేసి అప్పై చిత్ర హింసలకు గురి చేశారు విషయం తెలియడము పోలీసులు రంగ ప్రవేషము చేసి వారి అట కట్టించి వారిని జైలు పాలు చేశారు.అయితే ప్రస్తుతము అ స్థలము చాలా విలువ కలిగినది దాదాపు కోటి వరకు ధర పలుకుతున్నది ఇదే అదునుగా బావించిన కొందరు గత ప్రభుత్వ హాయంలో దొంగ పట్టాలు పుట్టించుకున్నట్లు సమాచారము.వాటిని ఎంతో గోప్యముగా ఉంచుకున్నట్లు సమాచారము.దీనిపై జిల్లా కలెక్టరు అయిన స్పందించి భవనము చుట్టి కంచే ఏర్పాటు చేయించి ప్రభుత్వం స్వాదీనము చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# తుంగభద్ర నదీ ప్రవాహాన్ని పరిశీలించిన అధికారులు



**మంత్రాలయం,అక్టోబర్ 24,ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నదీతీర ప్రాంతాన్ని సిఐ పుల్లెం రామాంజులు గురువారం పరిశీలించారు.కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వరా ్షలకు టిబిడ్యాం అధికారులు 23 గేట్లుఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేశారు.తద్వారా తుంగభద్ర నది ప్రమాదకరంగా ప్రవహిస్తుండడంలో అధికారులు అప్రమత్తమయ్యారు.సిఐతోపాటు ఎస్ఐ పరమేష్‌నాయక్,ఈఓ నాగరాజు,విఆర్ఓ భీమన్నగౌడ్ తదితరులు నదీతీర ప్రాంతాన్ని పరిశీలన చేశారు.నదీతీరంలోకి భక్తులు వెళ్ళకుండా భారీకేడ్లు ఏర్పాటు చేశారు.భక్తులు,ప్రజలు నదీతీర ంలోకి వెళ్ళరాదని అధికారులు హెచ్చరికలు జారీచేశారు. భక్తులకు నష్టం జరుగకుండా ఉండేందుకు గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలియజేశారు.

# సబ్ డివిజన్‌లో పోలీసు అమరవీరుల వారోత్సవాలు విజయవంతం

**: ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం**
**: పోలీసు అమరుల త్యాగాలు మరవలేనివి**
**: రక్త దానం చేయండి ప్రాణదాతగా నిలవండి అంటూ యువతకు ఫిలుపు**
**: ప్రభుత్వ వైద్యశాలలో మొక్కలు నాటి రక్తదాన శిభిరం విజయవంతం**



**ఆత్మకూరు,అక్టోబర్24,ప్రభాతవార్త:**

పోలీసుల అమరుల త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ నెల వచ్చిందంటే పోలీసుశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అమరవీరుల వారోత్సవాలను కొనసాగించడం జరుగుతుందని ఆత్మకూరు డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో డిఎస్పీ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిభిరంను ప్రారంభించారు. ముందుగా వైద్యశాల సూపరిడెంట్ రాయుడు పోలీసులను గౌరవప్రదంగా ఆహ్వానం పలికారు. పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ ఆసుపత్రి ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం రక్తదాన శిభిరంలో ఆత్మకూరు అర్బన్ సిఐ ఓబులేసు, రూరల్ సిఐ సురేష్‌కుమార్ రెడ్డిలు రక్తదానం చేసి యువతకు అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిభిరంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో రక్తదానం ఇచ్చేందుకు తరలి వచ్చిన యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వివిధ ప్రమాదాలలో గాయాలై సరైన సమయంలో రక్తం దొరకక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కళ్ళముందర చూస్తున్నామని తెలిపారు. రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలిచే విదంగా యువత ముందుకు రావాలని అన్నారు. అత్యావసర పరిస్థితులలో ఎవరికైన రక్తదానం చేయాలని అనుకున్న వారు స్వచ ్ఛందంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం శిభిరం విజయవంతం కావడంపై హర్శం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పాములపాడు, కొత్తపల్లి, వెలుగోడు, ఆత్మకూరు ప్రజలకు, యువతకు వైద్య సిబ్బందికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కవిత, ప్రసన్నలక్ష్మి, ఎస్ఐలు సురేష్‌బాబు, ఆదినారాయణ, కేశవ, హుసేన్‌బాష, వెంకట నారాయణరెడ్డి, ఏఎస్ఐ శంకర్‌రెడ్డి, పోలీసులు మౌళాలి, రాజశేఖర్‌నాయక్, శ్రీనివాసులు యాదవ్, బాలకృష్ణ, హోంగార్డులు అమీర్, చక్రపాణియాదవ్, రామారావు, వివిధ పోలీసు స్టేషన్‌ల సిబ్బంది, వైద్యసిబ్బంది స్టాప్‌నర్సులు వసంతకుమారి, సరోజినిదేవి, రాఘవకృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, సుజాత, టిబి సూపర్‌వైజర్‌లు మస్తాన్నయ్య, రవికుమార్, శానిటేషన్ పారిశుద్ధ్య కార్మికులు శేషమ్మ, మేరమ్మ, కుమారి, సుజాత, ప్రేమిలమ్మ, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర హోంశాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**నందికొట్కూరుటౌన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త :**

రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితను గురువారం నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య కలిశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నందికొట్కూరు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులపై పెట్టిన అక్రమ కేసులను పరిశీలించాలని, శాంతిభద్రతల విషయంలో నియోజకవర్గంలో తీసుకోవాల్సిన చర్యల గురించి మంత్రికి ఎమ్మెల్యే జయసూర్య వివరించారు. అదేవిధంగా తెదేపా వంద రోజుల పాలన పూర్తైన సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమాల గురించి మంత్రికి వివరించారు. ఎమ్మెల్యేతో పాటు తెదేపా నాయకులు పలుచాని మహేశ్వరరెడ్డి, సర్వోత్తమరెడ్డిలు మంత్రితో కలిసిన వారిలో ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాలు,సైబర్ మోసాలపై అవగాహన సదస్సు



**ఆదోని,అక్టోబరు 24,ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ బింధు మాదవ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పెద్దతుంబళం గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్ నందు గురువారం ఆదోని రూరల్ సిఐ నల్లప్ప,పెద్దతుంబళం ఎస్ఐ మహేష్‌కుమార్‌లు సుమారు 500మంది విద్యార్థులు, 100మంది గ్రామప్రజలు, 20మంది ఆటోడ్రైవర్లతో రోడ్డు ప్రమాదం,రహదారి భద్రత,సైబర్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు రహదారి నియమ,నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగవన్నారు. అలాగే సైబర్ మోసాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్లు,వైద్య శాఖ నుండి డాక్టర్, గ్రామీణ బ్యాంకు మేనేజర్,పంచాయతీ కార్యదర్శులు,మహిళా పోలీసులు,సర్పంచ్,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# సమీకృత హాస్టల్‌లో న్యాయ సదస్సు..

**- హాజరైన సివిల్‌కోర్టు జడ్జి, ఎస్ఐ..**




**కోసిగి, అక్టోబరు 24, ప్రభాతవార్త**

న్యాయపరమైన విషయాలను ప్రతి విద్యార్థి తెలుసుకుని విజ్ఞానాన్ని సముపార్జించాలని ఆదోని సివిల్ కోర్టు జడ్జి అన్నారు..గురువారం కోసిగిలోని సమీకృత సంక్షేమ హాస్టల్‌ను న్యాయాధిపతి నారాయణ కోసిగి ఎస్ఐ చంద్రమోహన్‌తో కలసి విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు..ఈ సందర్భంగా జడ్జి నారాయణ హాస్టల్ పిల్లలతో ప్రత్యేకంగాచర్చించారు..యోగ, క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు... అనంతరం జడ్జి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలోవిద్య పట్ల ఎంతో విలువలు కలిగిన చదువులు అందిస్తున్నారని, ఈలాంటి హాస్టల్స్‌లోనే చదివిన వారు ఎంతో ఉన్నతమైనస్థానాల్లో ఉన్నారని తెలిపారు.. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో ్ల చదివే వారు ప్రత్యేకమైన స్థితికి చేరుకుంటారని, ఆయనతాను చదివిన బాల్యం గురించి పిల్లలతో ముచ్చటించారు.. ఇక న్యాయపరమైన విషయాలను తెలియజేసి అందరూ న్యాయం, చట్టం గురించి తెలుసుకుని వాటి ప్రకారమే నడుచుకోవాలని సూచించారు.. ఏదైన సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసుస్టేషన్‌కు వెళ్లి ధైర్యంగా ఫిర్యాదు చేస్తే సమ న్యాయం జరుగుతుందని సలహాలు ఇచ్చారు..

# వార్త కథనానికి స్పందన

**: పనితీరు మార్చుకోకపోతే కఠినచర్యలు తప్పవు**
**: పద్ధతి మార్చుకోకపోతే జైలుకు వెళ్ళుతారు**
**: ఆర్ఎంపిలకు వైద్యాధికారుల హెచ్చరికలు**



**ప్యాపిలి అక్టోబరు24ప్రభాతవార్త:**

ఆర్ఎంపిల చేతిమాత్ర.. వైకుంఠ యాత్ర.. ప్రాణాలను రక్షించండి సారూ.. ప్యాపిలిలో రెచ్చిపోతున్న వైద్యులు కాని వైద్యశిఖామణులు.. సైలెన్ బాటిళ్ళు పెడుతున్న ఆర్ఎంపిలు.. కమీషన్ల కోసం ప్రసవకేసులను డోన్, కర్నూలుకు రెఫర్.. వైద్యాధికారుల తనిఖీలు శూన్యం.. ఆడింది ఆట పాడింది పాటగా ఆర్ఎంపిల వ్యవహారాలు అన్న ప్రభాతవార్త కథనంపై జిల్లా వైద్య ఆరోగ ్యశాఖాదికారులు స్పందించారు. వార్త కథనానికి స్పందించి జిల్లా వైద్యాధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు గురువారం ఆర్ఎంపిల సమావేశాన్ని ప్రభుత్వ వైద్యశాల డాక్టరు వాణిశ్రీ నిర్వహించి హెచ్చరికలను జారీ చేశారు. ఆర్ఎంపిలపై పిర్యాదు వస్తున్నాయని, ప్రథమచికిత్స కాకుండ అపరేషన్లు చేస్తున్నారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. ఆర్ఎంపిలు ఫస్ట్‌ఎయిడ్ తప్ప సిరంజి బాటిళ్ళు, ఇంజక్షన్లు, పిల్లలకు వైద్యం అందిస్తే కఠినచర్యలు తీసుకుంటామని, పద్ధతులు మార్చుకోక పోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, పిర్యాదులపై విచారిస్తామని నిజమని తేలితే జైలుకు పంపుతామని హెచ్చరించారు. ప్రజలు కూడ చికిత్సల కోసం ప్రభుత్వాసుపత్రికి రావాలని ఆర్ఎంపిల వద్దకు వెళ్లవద్దని కోరారు. ఈ సమావేశంలో వైద్యసిబ్బంది దేవేంద్రగౌడు, సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వసతి గృహాలను తనిఖీ చేసిన జడ్జి

**నందికొట్కూరు,అక్టోబర్ 24,ప్రభాతవార్త:**

పట్టణంలోని విద్యార్థిని, విద్యార్థుల వసతి గృహాలను నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. పగిడ్యాల రోడ్డు నందు గల బీసి కళాశాల వసతి గృహాన్ని, రాజవీధిలోని బాలుర వసతి గృహాన్ని, ఆత్మకూరు రోడ్డు నందు గల విద్యార్థినీల వసతి గృహాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని మెను ప్రకారం సరిపడినంత ఇవ్వాలని, విద్యార్థులు ఎంత మంది ఉన్నారని హాజరు శాతాన్ని పరిశీలించారు. అలాగే వసతి గృహాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలని, సరిపడినంత సిబ్బంది సిబ్బంది ఉన్నారా అని వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగాలని సోషల్ వెల్ఫేర్ అధికారులను జడ్జి ఆదేశించారు.



# కర్నూలు జిల్లా డిఈఓగా ఎస్ శ్యామ్యూల్ పాల్

**కర్నూలు విద్య, అక్టోబర్ 24, ప్రభాతవార్తః**



అంకితభావం, క్రమశిక్షణ కలిగి విధులు నిర్వహిస్తే ఎంతటి వారైనా ఉన్నతస్థానంలోకి వెళ్లానేందుకు నిదర్శనం ఈకథనం. కర్నూలు జిల్లా డిఈఓగా ఎస్ శ్యామ్యూల్ పాల్‌ను నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. జిల్లా డిఈఓ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్ శ్యామ్యూల్‌పాల్‌ను జిల్లా విద్యాధికారిగా ప్రభుత్వ ం నియమించడం పట్ల పలు వర్గాలు హర్షం వ ్యక్తం చేస్తున్నాయి. శ్యామ్యూల్‌పాల్ కర్నూలు జిల్లాలో విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతల్లో చేరి పనిపట్ల గౌరవాన్ని కలిగి నిబద్ధతతో విధులు నిర్వహించారు సాధారణ ఉద్యోగి నుండి అంచలంచలుగా డిఈఓ స్థాయికి ఎదిగారు. తన తండ్రి ఉపాధ్యాయుడిగా పనిచేస్తు అకస్మికంగా మరణించడంతో కుటుంబ బాధ్యతలు మీదపడడంతో తన మెడిసిన్ విద్యను వదులుకొని జూనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతల్లో చేరారు. జిల్లా విద్యాశాఖలో పరిపాలనాదక్షుడిగా ఆయనకు పేరుంది. ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంలో పని రాక్షసుడిగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఉన్నతాధికారులు ఏ పని అప్పచెప్పినా త్రికరణ శుద్ధిగా పనిచేయడం ఆయన నైజం అని జిల్లా విద్యాశాఖలో పేర్కొంటున్నారు. జిల్లాను అగ్రస్థానంలో నిలపడం ఆయన కీలకపాత్ర పోషిస్తారు. జిల్లాకు అనేక అవార్డులు తీసుకురావడంలో ఆయన కృషి అనిర్వచనీయం. వినయం, విధేయత కలిగిన ఆయన ఉపాధ్యాయ సంక్షేమానికి నిరంతరం కృషిచేస్తు అందరి మన్ననలు పొందుతున్నారు. ఇదే జిల్లాలో అంచలంచలుగా ఎదిగి ఉన్నతాధికారిగా డిఈఓగా నియమితులవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతున్నది. జిల్లా విద్యాశాఖ చరిత్రలో ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.

# తేనెటీగల దాడికి గురైన కానిస్టేబుల్, హోంగార్డు



**మిడుతూరు, అక్టోబర్24, ప్రభాతవార్త;**

మండలంలోని బైరాపురం గ్రామ సమీపంలో కానిస్టేబుల్ కురుమయ్య, హోంగార్డు ఇస్మాయిల్‌లపై తేనెటీగలు దాడి చేశాయి. ఫిర్యాదు మేరకు గ్రామానికి విచారణకై వెళ్లి తిరిగి వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. దాడికి గురైన కానిస్టేబుల్, హోంగార్డులను వెంటనే మిడుతూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేశరు. ప్రస్తుతం వారిద్దరూ కోలుకుంటున్నట్లు తెలిసింది.

# ఎంఈఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీఈఓ

**- అపార్‌ను తప్పులు లేకుండా నమోదు చేయండి**
**- డీఈఓ సుధాకర్‌రెడ్డి**



**గడివేముల, అక్టోబర్24, ప్రభాతవార్త;** నందాయల జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈఓ) కె.సుధాకర్‌రెడ్డి గురువారం గడివేములలోని ఎంఈఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్క్‌షాపును పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ అపార్ అనేది విద్యార్థికి విద్యా సంబంధమైన ఒక గుర్తింపు సంఖ్య అని చెప్పారు. దీని ఆధారంగా విద్యార్థి యొక్క అన్ని సర్టిఫికెట్లు భవిష్యత్‌లో డీజీ లాకర్ ద్వారా జారీ చేయబడతాయన్నారు. కావునా అపార్‌ను జాగత్రగా తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. హెచ్ఎంలు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఎంఈఓ విమల వసుంధరదేవి, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది విజయ , ఇదయతుల్లా, చందునాయక్ పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యసేవలు అందించండి

**- పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**



**వెల్దుర్తి,అక్టోబర్24,ప్రభాతవార్త**

వెల్దుర్తి మండలంలోని మదార్‌పురం గ్రామ వైకాపా నాయకులు వెంకటరామిరెడ్డి సతీమణి లక్ష్మీదేవమ్మ కిడ్నీ సంబంధిత వ్యాధితో కర్నూలు ఓమి ్ని వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి గురువారం అక్కడికి వెళ్లారు.లక్ష్మీదేవమ్మను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆమె ఆరోగ్యపరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని ఆమె వైద్యులను కోరారు.

# ఎ టూ జెడ్ వెంకటేశ్ బాబుపై.. అత్యాయత్నం..!?

**నంద్యాల అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల పట్టణంలోని సంజీవ నగరులో నివాసముంటున్న ఎ టు జెడ్ వెంకటేశ్‌బాబుపై బుదవారము హత్యయత్నాము దాడి జరిగినట్లు తెలుస్తోంది.దానికి సంబందించి సిసి ఫుటేజ్‌లో దాడి చేయడానికి వచ్చిన వారి కదలికలు కనిపిసో ్తంది. కొందరు గుర్తు తెలియని దుండగులు వెంకటేశ్ బాబు ఇంటిపై దాడి చేశారని సమాచారము. అలాగే ఫోన్‌లో వెంకటేశ్‌బాబును బెదిరిస్తున్న రని తెలుస్తోంది వారు ఎవరు? వారిపై పోలీసు చర్యలు ఎక్కడ అనే వాదన పట్టణంలో వినిపిస్తోంది. బెదిరిస్తున్న వారు అదికార పార్టి నాయకుల అండతోనే ఈ హత్య యత్నము దాడులు ఫోన్‌లో బెదిరింపులు చేస్తున్నట్లు తెలుస్తోంది.గత కొన్ని రోజులుగా యోగా సెంటరుపై వస్తున్న అరెపనలే ఈ హత్యాయత్నానికి కారణమునకు ప్రదాన కారణామా? అన్న అనుమానము ప్రజల్లో నెలకొంది. యోగా సెంటరుపై వస్తున్న అరెపనులకు దడులు ఎందుకు? దాడులు చేస్తున్నారంటే అరోపనులు నిజమేనా? అనే బావన ప్రజల్లో మెదలుతుంది. యోగా సెంటరులో మహిళలకు రక్షణ ఉందా? ఈ నేపథ్యమలో ఉన్నన పోలీసు అదికారులు యోగా సెంటరుపై తోణమే విచారణ జరిపించాలని నంద్యాల ప్రజలు కోరుతున్నారు.దీనిపై మంత్రి, యంపి కలుగ చేసుకుని ఇక్కడ మహిళలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

